క్లుప్తంగా

కొత్తోటలో ఫ్యామిలీ ఫిజీషియన్



కొత్తోటలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ సుధాకర్

మొగల్తూరు: ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సుధాకర్ కోరారు. బుధవారం కొత్తోటలోని వైఎస్సార్ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి వచ్చిన సుమారు 70 మంది రోగులను పరీక్షించడమే కాకుండా గ్రామంలో లేవలేని పరిస్థితిలో ఉన్న రోగులు ఇంటికి వెళ్లి పరీక్షలు చేశారు. ఈకార్యక్రమంలో సిబ్బంది నాగసుధ, దివ్య, మధుసూదనరావు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా రహదారి నిర్మాణం

పెనుగొండ: మడంలోని దొంగగూడెంలో సీసీ రహదారి నిర్మాణం చురుగ్గా సాగుతుంది. మండల పరిషత్ నిధులు రూ.10 లక్షలతో సీసీ రహదారి నిర్మాణం ప్రారంభించారు. ఇప్పటికే మట్టి పనులు, జీఎస్‌పీ, అండర్ గ్రౌండ్ డ్రెయిన్ పనులు పూర్తి కావడంతో సీసీ రహదారి నిర్మాణం బుధవారం ప్రారంభించారు. గత కొన్నేళ్లుగా డ్రెయిన్, రహదారి అధ్వానంగా ఉండడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రహదారి నిర్మాణం ప్రారంభం కావడంతో ఇబ్బందులు తప్పుతాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రహదారి నిర్మాణాన్ని ఎంపీపీ పుతినీడి వెంకటేశ్వరావు(పెద్ద), పంచాయతీ రాజ్ ఏఈ ఎస్ ఏడుకొండలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహేష్‌లు పర్యవేక్షిస్తున్నారు.

దివ్యాంగులకు బస్, రైల్వే పాస్‌లు జారీ



వైఎస్ పాలెంలో దివ్యాంగులకు బస్సు, రైలు పాస్‌లను అందిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం రాయితీతో కూడిన ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని, అర్హులైన వారంతా ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైఎస్ పాలెం సర్పంచ్ యర్రంశెట్టి నాగముత్యమాంబ అన్నారు. గ్రామంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 21 మందికి పాస్‌లను అందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ధనలక్ష్మి, వికలాంగ సంక్షమ అభివృద్ధి సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటాద్రి, మాజీ ఏఎంసీ చైర్మన్ బాబు పాల్గొన్నారు.

పవన్‌పై ముద్రగడ వ్యాఖ్యలు తగవు

పాలకొల్లు సెంట్రల్: సినీ నటుడు పవన్‌కల్యాణ్‌పై ముద్రగడ వ్యాఖ్యలు తగవని శ్రీ కృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘ సభ్యులు అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాపు సంఘ నాయకులు మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం పవన్‌కల్యాణ్‌కు వ్యతిరేకంగా చంద్రశేఖర్‌రెడ్డికి అనుకూలంగా లేఖ రాయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వంగా నరసింహారావు, బోణం చినబాబు, బోణం మునసబు, ముచ్చర్ల సంజయ్ పాల్గొన్నారు.

విధులకు ఆటంకంపై కేసు

ఆకివీడు: స్థానిక నగర పంచాయతీ కమిషనర్ విధులకు ఆటంకం కలిగించిన ఘటనపై కమిషనర్ జీ.కృష్ణమోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కే.రాజరెడ్డి చెప్పారు. స్థానిక అందేవారి బోదె ఆక్రమణల్ని తక్షణం తొలగించాలని, బోదెలో సిల్టు తక్షణం తొలగించాలని స్థానికులు జానకీ సుమంత్, బత్తుల రవీంద్రబాబు, మరికొంతమంది కమిషనర్ విధులకు ఆటంకం కలిగించారని, కార్యాలయం ఎదుట ధర్నా చేశారని ఆయన ఫిర్యాదు చేశారని చెప్పారు. దీనిపై ధర్నా చేస్తున్న సంబంధిత వ్యక్తులతో మాట్లాడి, రేపు సిల్టు తీయిస్తామని, ఆక్రమణలను జిల్లా కలెక్టర్ దృష్టి తీసుకువెళతామని చెప్పినప్పటికీ సహకరించలేదు. దీంతో కమిషనర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్‌ఐ వివరించారు.

నిందితుడికి రిమాండ్

సాక్షి, భీమవరం : భీమవరం మండలం అనాకోడేరు గ్రామంలో వేమన దుర్గారావును 11 మద్యం సీసాలతో అరెస్టు చేసి భీమవరం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్టు సెబ్ ఇన్‌స్పెక్టర్ వీవీవీఎస్ఎన్ వర్మ బుధవారం విలేకర్లకు చెప్పారు. నిందితుడు దుర్గారావును భీమవరం 1వ ఏజేఎఫ్సీయం కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించారని తెలిపారు. దాడుల్లో ఎస్సైలు జి.సునీల్ కుమార్, బి.రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది శ్రీనివాసరావు, డేవిడ్ రాజు, గణేశ్ పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

పెంటపాడు: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న విద్యాశాఖ, అంగన్‌వాడీ సెంటర్లలో నాడు- నేడు పనుల సంపూర్తిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. బుధవారం ఆమె మండలంలోని దర్శిపర్రులో సచివాలయం వద్ద నూతనంగా నాడు- నేడు పథకంలో నిర్మిస్తున్న స్కూల్‌ను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

యోగాతో ఆరోగ్యం మెరుగు



నరసాపురంలో యోగా దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న చీఫ్‌విప్ ముదునూరి



వైఎన్ కళాశాలలో యోగా దినోత్సవాల్లో పాల్గొన్న జడ్జిలు

పాలకొల్లు సెంట్రల్: యోగా శారీరక ఆరోగ్యమే కాకుండా మానసిక ఆరోగ్యాన్ని కూడా పెంచుతుందని యోగా గురువు బోడా చక్రవర్తి తెలిపారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక క్షత్రియ కల్యాణమండపంలో పతంజలి యోగా సాధన సత్సంగం, క్షత్రియ సంక్షేమ పరిషత్‌ల సంయుక్త ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ యోగా వల్ల అనేక ఆరోగ్య సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో క్షత్రియ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు భూపతిరాజు విశ్వనాథరాజు, సెక్రటరీ డాక్టర్ కేఎస్‌పీఎస్ వర్మ, యోగా శిక్షకులు గాదె బాబు, గోనుగుంట రంగారావు, గమిని ఆనంద్, బి.రమణ పాల్గొన్నారు. అలాగే పట్టణ మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో బుధవారం యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ వరలక్ష్మి మాట్లాడుతూ యోగా చేయడం ఆరోగ్యానికి ఎంతో ఉపయోగమని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తలుపుల శ్రీనివాసరావు, సెక్రటరీ వేదాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు. స్థానిక కేవీఎం ఛాంబర్స్ జూనియర్ కళాశాలలో ఛాంబర్ అధ్యక్షులు కారుమూరి నరసింహారావు, యోగా గురువు జవ్వాది కల్యాణ్ ఆధ్వర్యంలో ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో, దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శోభారాణి, రవిశంకర్, యూత్ హాస్టల్స్ తరపున కారుమూరి సూర్యనారాయణ, అంజలి మానసిక వికలాంగుల పాఠశాలలో వీడీవీ ప్రసాద్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: నేటి యాంత్రిక జీవితంలో యోగ ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని డాక్టర్ ఒ.దినేష్ తెలిపారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రోజూ యోగా చేయడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో ఆర్.శ్రీనివాస్, సిబ్బంది విరాజిత, రత్నం, ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం: అంతర్జాతయ యోగా దినోత్సవాన్ని బుధవారం నరసాపురంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైఎన్ కళాశాలలో మండల న్యాయసేవాధి సంస్థ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. నరసాపురం 10వ అదనపు జిల్లా జడ్జి పి.విజయదుర్గ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యోగా అభ్యసించడం, చరించడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. జడ్జిలు వై.శ్రీనివాసరావు, కె.శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కామన బుజ్జి, వై.ఫణికర్ పాల్గొన్నారు. బీజీబీఎస్ మహిళా కళాశాలలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నేవల్ యూనిట్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహ/ంచారు. స్థానిక లలితాంబ ఘాట్ వద్ద నేవల్, ఎన్‌సీసీ క్యాడెట్లకు యోగా శిక్షణ ఏర్పాటు చేశారు. యూనిట్ కమాండర్ భరత్‌భూషణ్ యోగా విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ పరిధిలోని నరసాపురం, పాలకొల్లు, పెనుగొండ, భీమవరం ప్రాంతాలకు చెందిన విద్యాసంస్థల నేవల్ క్యాడెట్స్ పాల్గొన్నారు.

నరసాపురం మండలంలో..

నరసాపురం రూరల్ : చిన్నతనం నుంచి యోగాను ఆచరించడంద్వారా పిల్లల్లో శారీరక, మానసిక ఆలోచనా ధోరణి, మాటల్లో నిజాయితీ కూడా అలవడతాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓ ప్రైవేట్ స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యోగసాధనవలన కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్‌లో జరిగిన యోగా దినోత్సవాల్లో ముఖ్య అతిథిగా హస్తకళల ఎగుమతి ప్రోత్సాహకసంస్థ (ఈపీసీహెచ్) ఇండియా-దక్షిణాది రాష్ట్రాల సంచాలకులు కలవకొలను నాగతులసీ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ యోగ గురువు జక్కం బాబ్జి పాల్గొని యోగ విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో లేస్‌సభ్యులు కలవకొలను రాజీవ్ చంద్ర, అడ్డగళ్ల బాబు, పులపర్తి ప్రతాప్ పాల్గొన్నారు. వైఎస్‌పాలెం ఉన్నత పాఠశాలలో.... ప్రధానోపాధ్యాయులు పాలా శ్రీనివాస్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ బాబులు, స్కూల్ కమిటీ చైర్మన్ పులపర్తి నాగేశ్వరరావు, సచివాలయ కార్యదర్శి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: యోగాతో శారీరక, మానసిక ప్రయోజనాలున్నాయని పెనుగొండ ఎస్‌వీకేపీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీవీ అప్పారావు అన్నారు. పెనుగొండలోని ఎస్‌వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్‌రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎస్ఎస్ఎస్ఎన్‌సీసీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆయుష్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ యోగా వల్ల ఊపిరితిత్తుల సమస్యలు, ఒత్తిడి తగ్గడం, జ్ఞాపకశక్తి పెరగడం వంటి అనేక ఆరోగ్యప్రయోజనాలున్నాయన్నారు. అనంతరం బాక్సింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.బాపిరెడ్డి, ప్రిన్సిపాల్ అప్పారావు, డాక్టర్ సులక్షణారాణి చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఆయుష్ విభాగం వైద్యాధికారి డాక్టర్ సీహెచ్ సులక్షణామణి, ఏఎన్‌ఓ చిరంజీవి, ఎన్ఎస్ఎస్ అధికారులు టి.దివాకర్, ఆర్ఎస్ శ్రీనివాస్, పి.మీరయ్య, ఎన్‌సీసీ పీఐ టి.రఘు పాల్గొన్నారు.



క్షత్రియ కల్యాణ మండపంలో యోగా దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



మొగల్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో యోగా కార్యక్రమంలో వైద్య సిబ్బంది



పెనుగొండ ఎస్‌వీకేపీ కళాశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

తగ్గని ఎండలు..తప్పని ఇక్కట్లు



ఎండ వేడిని తట్టుకోలేక గొడుగులు వేసుకుని వస్తున్న విద్యార్థినులు

నరసాపురం రూరల్: జూన్ నెల చివరకు వచ్చినప్పటికీ ఎండల తీవ్రత ఏ మాత్రం తగ్గలేదు. దీంతో వివిధ పనుల నిమిత్తం బయటకు వచ్చే ప్రజానీకం నానా ఇక్కట్లు పడుతున్నారు. ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు కొందరు గొడుగులను వినియోగిస్తుండగా, మరికొందరు శీతలపానీయాలను సేవిస్తున్నారు. పాఠశాలలను తెరవడంతో ఎండ వేడిమిని తట్టుకోలేక బుధవారం కేజీల్ హాస్టల్‌కు చెందిన విద్యార్థులు గొడుగులతో లెనిన్ ఉన్నత పాఠశాల నుంచి తిరిగి వస్తుండగా సాక్షి ఆదృశ్యాలను క్లిక్ మనిపించింది.

బాధితుడికి ఆర్థిక సాయం



కొడమంచిలిలో పెద్దిరాజుకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఆదరణ టీం సభ్యులు

పెనుగొండ: అనారోగ్యంతో బాధ పడుతూ వైద్యం చేయించుకొన్న బాధితులకు ఆదరణ టీమ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించినట్లు ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ తెలిపారు. బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ టి.మెరకు చెందిన ముప్పిరి పెద్దిరాజు ఇటీవలే గుండె ఆపరేషన్ చేయించుకున్నారని వీరికి రూ.12 వేలు, అదేవిధంగా ఎనిమిదేళ్లుగా మంచంపైనే ఉంటున్న సరెళ్ల బాబూరావుకు రూ.5వేలు అందించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఆదరణ టీమ్ సభ్యులు బొరుసు రాంబాబు, కేవీవీ సత్యనారాయణ, కేసరపల్లి నాగరాజు, పొలుమూరి బాలకృష్ణ, పొలుమూరి రమేష్, కౌరు శివప్రసాద్, కుసుమే శ్రీనులు పాల్గొన్నారు.

చెరువు తవ్వకం పనుల ప్రారంభం



యలమంచిలిలో చెరువు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ రావూరి వెంకటరమణ

యలమంచిలి: గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో తవ్వుతున్న చెరువు పనులను బుధవారం ఎంపీపీ రావూరి వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ పనులు లేని రోజుల్లో కూలీలకు పని కల్పించడంలో ఉపాధి హామీ పనులు చక్కగా ఉపయోగపడుతున్నాయన్నారు. ఉపాధి పనులు ఎంత ఎక్కువగా చేస్తే పంచాయతీకి మ్యాచింగ్ గ్రాంటు ఎక్కువగా వస్తుందని కనుక పనులు వేగంగా, ఎక్కువగా చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సొసైటీ త్రిసభ్య కమిటి చైర్మన్ చివటపు నాగేశ్వరరావు వైఎస్సార్ సీపీ నాయకులు రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, మోకా నరసింహారావు గ్రామ కార్యదర్శి పాలా శారద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీసీఆర్‌సీ కార్డులతో భరోసా

పెనుగొండ: కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులతో భరోసా కలుగుతుందని ఆచంట తహసీల్దారు ఎస్.సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం ఆచంట మండలంలో పెదమల్లం, కోడేరు, కొడమంచిలిల్లో కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన సాగుహక్కుదారు చట్టంపై అవగాహన కల్పించారు. కౌలు రైతులకు రైతు భరోసా పథకంలో భాగంగా రూ.13,500 లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు సుంకర సీతారామ్, పెచ్చెట్టి కనక దుర్గ, వ్యవసాయ విస్తరణాధికారి బి.నాగరాజు పాల్గొన్నారు.

పెనుమదంలో...

పోడూరు: కౌలు రైతులు గుర్తింపుకార్డులు పొందడానికి భూ యజమానులు సహకరించాలని స్థానిక తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు పిలుపునిచ్చారు. మండలంలోని పెనుమదం, వేడంగి గ్రామాల్లో బుధవారం తహశీల్దార్ కృష్ణారావు ఆధ్యక్షతన కౌలు గుర్తింపుకార్డులపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతీ కౌలు రైతు గుర్తింపు కార్డు పొందడం వారి హక్కు అన్నారు. ప్రభుత్వం కౌలుచట్టంలో తీసుకొచ్చిన మార్పులతో కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఉండడం వల్ల సంబంధిత భూయజమానులైన రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. కౌలు గుర్తింపు కార్డులు కౌలు రైతులు వ్యవసాయ రుణాలు, ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు పొందడానికి మాత్రమే ఉపయోగపడతాయనీ, కౌలు రైతులకు వారు వ్యవసాయం చేసే భూములపై ఎలాంటి హక్కులు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కొ్రపాటి వీరాస్వామి, సర్పంచ్ తా నేటి బాబూరావు, ఉప సర్పంచ్ పితాని చిన్నా, ఎంపీటీసీ సభ్యుడు మానేపల్లి శ్రీధర్, ఆర్ఐ కందుల రాంబాబు, గ్రామకమిటీ అధ్యక్షుడు గెద్దాడ ఏసు పాల్గొన్నారు.



పెనుమదంలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు

దగ్గులూరులో..

పాలకొల్లు అర్బన్: కౌలు రైతు గుర్తింపు కార్డులు ఉంటేనే ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలు పొందవచ్చని సర్పంచ్ విశ్వనాథం కనకభద్రం అన్నారు. పాలకొల్లు మండలం దగ్గులూరు రైతు భరోసా కేంద్రం వద్ద బుధవారం కౌలు రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. అర్హులైన కౌలు రైతుల నుంచి కౌలు రైతు గుర్తింపు కార్డులు అందజేయడానికి దరఖాస్తులు స్వీకరించారు. మండల పరిషత్ ప్రతిపక్షనేత శాగ సత్యనారాయణ, మండల వ్యవసాయాధికారి కె రాజశేఖర్, వీఆర్వో డి.నాగరాజు, వీఏఏ గుడాల నిహారిక తదితరులు పాల్గొన్నారు.

మట్టిపూడికలపై ఎమ్మెల్యే నిమ్మల అసత్య ప్రచారాలు



కొంతేరులో ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలను దగ్ధం చేస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలు చురుగ్గా సాగుతుంటే ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు పని గట్టుకుని తప్పుడు కథనాలను ప్రచురిస్తున్నాయని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. యలమంచిలి మండలం కొంతేరు జగనన్న కాలనీలో జరుగుతున్న ఇంటి నిర్మాణాలను పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. చంద్రబాబు హయాంలో సెంటుభూమి కూడా భూసేకరణ చేయలేదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే వేలాది ఎకరాలు భూసేకరణ చేసి 32 లక్షల మంది పేదలకు పట్టాలిచ్చి ఇంటి నిర్మాణాలు చేపట్టి పనులు వేగవంతంగా జరుగుతుంటే ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికల్లో అసత్య కథనాలు ప్రచురించడం దుర్మార్గమన్నారు. జగనన్న కాలనీలను పూడికచేయడం కోసం చించినాడలో పెరుగులంక భూముల్లో మట్టిని తవ్వుతుంటే దళితుల భూములు లాక్కుంటున్నారని ఎమ్మెల్యే నిమ్మల రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 40 ఏళ్ల క్రితం దళితులకు, బడుగు వర్గాలకు ఇచ్చిన భూములను కొంతమంది పెత్తందార్లు స్వాధీనం చేసుకుని అనుభవిస్తుంటే ఎమ్మెల్యే నిమ్మల నోరుమెదపకుండా మట్టి తవ్వకాలపై దుష్ప్రచారం చేయడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే నిమ్మలకు రానున్న ఎన్నికల్లో శాశ్వతంగా రాజకీయ సమాధి కట్టడానికి పేదలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్సీ శ్రీనివాస్ మండిపడ్డారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలను దగ్గం చేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, పట్టణ యూత్ అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు, పార్టీ నాయకులు రావి నాగేశ్వరరావు, కోరాడ శ్రీనివాసరావు, జోగి వెంకటేశ్వరరావు, ఖండవల్లి వాసు, మద్దా చంద్రకళ, చినిమిల్లి గణపతిరావు, చెన్ను విజయ్, బండి రమేష్, తలుపుల భుజంగరావు, పీటర్‌సన్ చిన్ని, పోలుకొండ ఏలియాభక్త సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్య బలోపేతానికి సంక్షేమ పథకాలు

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ విద్య బలోపేతానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తున్నారని ఆచంట సర్పంచ్ కోట సరోజనీ వెంకటేశ్వరరావు అన్నారు. ఆచంటలోని ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బొక్కా కార్తీక్, గుబ్బల వైష్ణవి, నఖినేటి పల్లి దేవ సంతోష్‌కుమార్‌లకు బహుమతులు అందించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పుచ్చకాయల జ్యోతి, వైఎస్సార్ సీపీ నాయకులు పెచ్చెట్టి సత్యనారాయణ, నెక్కటి రామలింగేశ్వరరావు, కుక్కల కిరణ్ కుమార్, చదలవాడ ఆనంద్, ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మలూరులో..

పోడూరు: పేద విద్యార్థులంతా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని బాగా చదవాలని గుమ్మలూరు సర్పంచ్ గొట్టుముక్కల సోనియారమేష్ పిలుపునిచ్చారు. గుమ్మలూరు జెడ్పీ హైస్కూల్లో బుధవారం 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమంలో భాగంగా పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థలకు సర్పంచ్ సోనియా రమేష్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పిల్లి నాగన్న చేతులమీదుగా నగదు బహుమతులు, మెడల్స్, సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సర్పంచ్ సోనియా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన మంచి విద్యను అందించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగన్న మాట్లాడుతూ అమ్మ ఒడి, నాడు-నేడు, జగనన్న విద్యాకానుక, గోరుముద్ద తదితర పథకాలతో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ వేంద్ర సామ్యేలు, హెచ్‌ఎం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఆచంటలో జగనన్న ఆణిముత్యాలు బహుమతులు అందిస్తున్న దృశ్యం



గుమ్మలూరు హైస్కూల్లో విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్

ఫిల్టర్‌బెడ్స్ మరమ్మతుల పరిశీలన

నరసాపురం: మున్సిపల్ హెడ్ వాటర్ వర్క్స్ కార్యాలయంలో బుధవారం ఫిల్టర్‌బెడ్స్ మరమ్మతులు జరిగాయి. పనులను మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు దగ్గరుండి పర్యవేక్షించారు. రాబోయే వర్షాకాలంలో సురక్షితమైన మంచినీటి సరఫరాకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఫిల్టర్ బెడ్స్ మరమ్మతులు, పైప్‌లైన్స్ లీకేజీలు అరికట్టడం వంటి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

వివాదాలకు తావులేకుండా రీసర్వే

పెనుగొండ: భూముల రీసర్వే పనులు వివాదాలకు తావులేకుండా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి రెవిన్యూ సర్వేయర్లను ఆదేశించారు. పెనుగొండ తహసీల్దార్ కార్యాలయంలో రెండవదశ రీసర్వే పనులను బుధవారం ఆయన పరిశీలించారు. గ్రామాలకు సంబంధించిన మ్యాపులను ఆయన పరిశీలించి అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. సర్వేలో ప్రతీ రైతులను, భూ యజమానిని భూమి వద్దకు పిలిచి సర్వే చేయాలన్నారు. ప్రతి ఒక్కరికీ కచ్చితమైన రికార్డులు ఇస్తామని, ఒక్కసెంటు భూమికూడా తగ్గకుండా జాగత్తలు వహించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. జాయింట్‌కలెక్టర్ వెంట జిల్లా సర్వే అధికారి కె.జాషువా, డిజిటల్ అసిస్టెంట్లు ఉన్నారు.

బార్ అసోసియేషన్ ఎన్నికలకు 38 నామినేషన్ల దాఖలు

నరసాపురం: నరసాపురం బార్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించి 38 నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల అధికారి పూరిళ్ల శ్రీనివాస్ చెప్పారు. కార్యవర్గంలోని 15 స్థానాలకు పోటీ జరుగుఉతందని వివరించారు. అధ్యక్ష పదవికి కామన బుజ్జి, చల్లా నానయ్యనాయుడు, చేగొండి బాలాజీ, తానుకొండ సంతోషకుమారి నామినేషన్‌లు వేశారన్నారు. ఈ నెల 24 వరకూ నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, పోలింగ్ 30న జరుగుతుందని చెప్పారు.

నేడు పూలపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం

పాలకొల్లు అర్బన్: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూలపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద నుంచి గురువారం ఉదయం 7గంటల నుంచి ప్రారంభించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు బుధవారం విలేకరులకు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

జువ్వలపాలెంలో ఉపాధ్యాయులకు సత్కారం

కాళ్ల: విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు పూజ్యనీయులని ఎంఈఓ-1 ఎ.రవీంద్ర అన్నారు. జువ్వలపాలెంలోని ప్రాథమిక, హైస్కూల్‌లో పనిచేసి బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులకు బుధవారం నిర్వహించిన ఆత్మీయ అభినందన సత్కార వేడుకలో ఆయన పాల్గొన్నారు. ఎంఈఓ-2 గాదిరాజు కనకరాజు మాట్లాడుతూ జువ్వలపాలెంలో పెద్దలు పాఠశాల అభివృద్ధికి చేసే కృషి అభినందనీయమని అన్నారు. గ్రామపెద్దలు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు రుద్రరాజు కృష్ణంరాజు, ఉప సర్పంచ్ కటారి లక్ష్మీపతిరాజు, గోకరాజు వినోద్‌రాజు, ఎంపీటీసీ సభ్యులు ఎం.శ్రీనివాస్, గుర్రం జార్జి బెనహర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఉపాధ్యాయ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఎంవీ త్రినాథులు, కే.శర్మ, బి.సునీత, వి.రవీంద్ర కుమార్, బీఆర్‌కే స్వామి, పీవీ వరలక్ష్మి, ఏం.వర్మ ఎస్‌జీటీలను సత్కరించారు.

నోటు పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ 2 శర్మ

పాలకొల్లు సెంట్రల్: ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం ఎంతో ఉపయోగకరమని మండల విద్యాశాఖ అధికారి-2 ఆర్ఎస్‌వీఎస్‌జి శర్మ అన్నారు. బుధవారం స్థానిక పీఎల్‌కే ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో అంబేడ్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలతో పాటు వివిధ సేవా సంస్థల సహకారం కూడా ఎంతో ఉంటుందన్నారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సేవా సమితి సెక్రటరీ నేతల రాఘవరావు, పిల్లి రాజు, అమర్‌కుమార్, కాంప్లెక్స్ సెక్రటరీ రాయపూడి భవానీప్రసాద్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ టి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.